
సాక్షి చిత్తూరు

గురువారం । 1 । ఫిబ్రవరి । 2024



జిల్లా స్థాయిలో 'ఆడుదాం'

ఆడుదాం-ఆంధ్రా జిల్లా స్థాయి పోటీలు బుధవారం చిత్తూరులో మేయర్ అముద, జేసీ శ్రీనివాసులు ప్రారంభించారు. - 8లో



పంచాయతీలకు నిధుల వెల్లువ

జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.28.9 కోట్లు విడుదల అయ్యాయి. - 8లో



సైకత బ్రహ్మానందం

హాస్యబ్రహ్మగా పేరొందిన బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా ఆయన సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు. - 8లో

న్యూస్‌రీల్

అదనపు ఎస్పీల బదిలీ

చిత్తూరు అర్బన్: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పనిచేస్తున్న అదనపు ఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఏఎస్పీ శ్రీలక్ష్మిని కాకినాడ ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీగా బదిలీ చేశారు. ఈ స్థానానికి వెయిటింగ్‌లో ఉన్న సుబ్బరాజును నియమించారు. తిరుపతి ఏఆర్ విభాగంలోని అడిషనల్ ఎస్పీ ఎస్ఎల్ఎన్ రెడ్డిని అనంతపురం జిల్లాకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నేటి నుంచి రేషన్ పంపిణీ

చిత్తూరు రూరల్: జిల్లాలో గురువారం నుంచి రేషన్ పంపిణీ చేయనున్నట్లు డీఎస్ఓ శంకరన్ తెలిపారు. ఈ నెలకు సంబంధించి ప్రభుత్వం 1,339 చౌకదుకాణాల పరిధిలోని 5,31,019 కార్డులకు గాను 15 వేల మెట్రిక్ టన్నుల బియ్యంతోపాటు కందిపప్పు, గోధుమ పిండితోపాటు చక్కెర, రాగులు అవసరమైన మేరకు సరఫరా చేశామన్నారు. కార్డుదారులు రేషన్ పంపిణీ వాహనాల ద్వారా ఇంటి వద్దే సరుకులను పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఆరు చోట్ల సురక్ష శిబిరాలు

చిత్తూరు రూరల్: జిల్లా వ్యాప్తంగా బుధవారం ఆరు చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో పీహెచ్‌సీ వైద్యులు ఆరుగురు, ప్రత్యేక వైద్యులు 15 మంది కలిసి 2631 మందికి చికిత్స చేశారు. ఇందులో జనరల్ ఓపీకి 1065 మంది, గైనిక్‌కు 384, చిన్నపిల్లల సేవలకు 139, ఆర్థోకు 410, డెంటల్ 42, చర్మం 138, కంటి సమస్యలు 401, ఇతర సేవలకు 52 మంది వచ్చారు. కంటి వెలుగు కింద 45 మందికి అద్దాలు పంపిణీ చేశారు.

శ్మశానవాటిక ఆధునికీకరణకు రూ.1.75కోట్లు



శ్మశానంలో చేపట్టిన ఆధునీకరణ పనులు

నగరి : మున్సిపల్ పరిధి కుశస్థలీ నదిగట్టున ఉన్న శ్మశానవాటికలో రూ.1.75 కోట్లతో ఆధునికీకరణ పనులు చేపడుతున్నారు. గ్రామం పంచాయతీగా పంచాయతీ మున్సిపాలిటీగా రూపాంతరం చెందినప్పటికీ దానికనుగుణంగా శ్మశానవాటికలో ఆధునీకరణ పనులు గత పాలకులు ఎవరూ చేపట్టలేదు. ప్రస్తుత పాలనలో మంత్రి ఆర్కేరోజా దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. నవీకరణ పనులకు నిధులు మంజూరయ్యేలా చేశారు. దీంతో ఆధునీకరణ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే రూ.35 లక్షల నిధులతో క్రిమేషన్ షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఎల్పీజీ గ్యాస్ క్రిమేషన్ పరికరాలకు రూ.50 లక్షలు మంజూరుకాగా టెండర్లు ఆహ్వానించారు. త్వరలో క్రిమేషన్ మెషినరీ ఏర్పాటుకానుంది. ప్రస్తుతం ఎంపీ నిధులు రూ.10 లక్షల వ్యయంతో ఉత్తర క్రియల షెడ్లు, రూ.14 లక్షల నిధులతో స్త్రీలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. కుశస్థలీ నదిలో పెద్ద ఎత్తున వరద వచ్చిన సమయంలో కూలిన ప్రహరీ గోడ నిర్మించడానికి, గ్రీనరీకి తుడా నిధులు రూ.65 లక్షల మంజూరుకు నివేదికలు పంపినట్లు డీఈ నరేష్ తెలిపారు.

అమ్మకు ఆయుష్



ఈ చిత్రంలో కనిపిస్తున్న బాలింత పేరు మమత. బస్సాపురం గ్రామం, పుంగనూరు మండలం. గర్భం నిలిచినప్పటి నుంచి పెద్దపంజాణిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకుంటోంది. పురిటి నొప్పుల సమయానికి ఫిట్స్ రావడంతో వెంటనే కుటుంబికులు 108లో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని ఆశ్రయించారు. ఈ క్రమంలో నాలుగుసార్లు ఫిట్స్ వచ్చాయి. ఆమెను ఇక్కడి వైద్యులు హైరిస్క్ కేసుగా గుర్తించి శస్త్రచికిత్స చేశారు. ఈ సమయంలో మళ్లీ ఫిట్స్‌రావడంతో తల్లి అపస్మారస్థితికి వెళ్లిపోయింది. వెంటనే ఐసీయూకు తరలించి వెంటిలేటర్‌పై 20 రోజుల పాటు మెరుగైన వైద్యం అందించారు. దీంతో ఆమె కోలుకుంది. తల్లీబిడ్డ ఇద్దరూ సురక్షితంగా ఉన్నారు. ప్రస్తుతం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స తీసుకుంటోంది.



ప్రసూతి విభాగంలోని బాలింతలు

అమ్మతనాన్ని బీపీ సమస్య పీడిస్తోంది. ప్రసవం సమయంలో కానీ, ఆ తరువాత కానీ ఎక్కువ మంది బీపీతో బాధపడుతున్నారు. వారికి సరైన అవగాహన లేకపోవడంతో ప్రాణాలమీదకు వస్తోంది. కొన్నిసార్లు కడుపుకోత వారిని తీవ్రంగా బాధిస్తోంది. ఇలాంటి పరిణామాలన్నీ పరిశీలించిన ప్రభుత్వ వైద్య విభాగం ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇలాంటి ఇబ్బందు లున్న గర్భిణులను హైరిస్క్‌గా పరిగణించి సరైన సేవలందిస్తోంది. మాతా శిశు మరణాలను కట్టడి చేస్తోంది. జిల్లా ఆస్పత్రిలోని ప్రసూతి విభాగం అమ్మకు అండగా నిలుస్తోంది. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ సుఖ ప్రసవం చేయిస్తూ అభినందనలు అందుకుంటోంది.

- జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పెరిగిన ప్రసవాల సంఖ్య
- హైరిస్క్ కేసులన్నీ జిల్లా ఆస్పత్రికే
- ఇందులో బీపీ కేసులే ఎక్కువ
- బీపీతో ప్రసవం ప్రమాదకరం



గర్భిణులకు చికిత్స చేస్తున్న వైద్యులు



తల్లులు ఇవి గుర్తించాలి

- సాధారణంగా గర్భం దాల్చిన 20 వారాల తర్వాత రక్తపోటు రావొచ్చు.
- ఎక్కువగా పెరిగినప్పుడు వికారం
- వాంతులు, తలనొప్పి
- ఛాతీకింద నొప్పి
- మూత్రం రావడం తగ్గిపోవడం
- బరువు ఎక్కువగా పెరగడం
- ఒంట్లో అధికంగా నీరు చేరడం
- చూపు మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.
- ఉమ్మనీరు తగ్గిపోయి బిడ్డ, తల్లికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.
- అప్రమత్తంగా వ్యవహరించాలి
- అధిక రక్తపోటు విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. జీవన శైలి మార్చుకోవాలి.
- ఉప్పు వాడకం తగ్గించుకోవాలి.
- బీపీని గుర్తించినప్పటి నుంచి క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలి.
- చాలా మందికి ప్రసవం తర్వాత మళ్లీ బీపీ తగ్గిపోతుంది.
- బీపీ ఉన్నంత మాత్రానా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం లేదు.
- బీపీ మందులు వేసుకున్నా పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వడంతో ఇబ్బందులు రావు.

చిత్తూరు రూరల్: ప్రభుత్వం నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి అవసరమైన అత్యాధునిక వసతులు కల్పించింది. ముఖ్యంగా గర్భిణులకు వేగవంతమైన, మెరుగైన సేవలందించేందుకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే ప్రసవాల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఇందులో అధికంగా బీపీ సమస్యతో బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇవి కూడా ఎక్కువగా పలమనేరు, బంగారుపాళెం, పుంగనూరు, పెనుమూరు, తమిళనాడు నుంచి వస్తున్నట్లు తేలింది. ఇలాంటి కేసులు వస్తే గత గతంలో ఇక్కడి నుంచి తిరుపతికి రెఫర్ చేసేవారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇటీవల ప్రసూతి విభాగంలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ప్రసూతి ఐసీయూ విభాగానికి జీవం వచ్చింది. ఇందులో ఆరు బెడ్లు ఏర్పాటు చేసి వెంటిలేటర్స్, ఇన్ఫ్యూజన్ పంప్, మానిటర్, ఆక్సిజన్ వంటి అత్యాధునిక పరికరాలను సమకూర్చారు. తద్వారా బీపీ సమస్యతో బాధపడుతున్న తల్లులకు తక్షణం మెరుగైన వైద్యం అందించి తల్లీబిడ్డకు ప్రాణం పోస్తున్నారు. అయితే ఇక్కడ ప్రతి రోజు 20 నుంచి 25 ప్రసవాలు జరుగుతుండగా, నెలకు 400కు పైగా ప్రసవాలు జరుగుతున్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి.

పరీక్షలే శ్రీరామరక్ష

- గర్భవతి అని తెలిసినప్పటి నుంచి తప్పనిసరిగా బీపీ పరీక్ష చేయించుకోవాలి.
- ప్రస్తుతం గర్భిణుల్లో 15-20 శాతం మందికి బీపీ సమస్య ఉంటోంది.
- 140/90 కంటే ఎక్కువగా ఉంటే బీపీ ఉన్నట్టే.
- చాలా మంది ఆస్పత్రికి వెళ్లగానే పరీక్ష చేయించుకుంటారు. ఇది సరికాదు. ఆస్పత్రికి వెళ్లిన తర్వాత ఐదు నిమిషాలు కుదురుగా కూర్చోవాలి. ఆ తర్వాత బీపీ పరీక్ష చేయించుకోవాలి.
- అధిక రక్తపోటు ఉంటే 37 వారాల తర్వాత కావాల్సిన ప్రసవం త్వరగా కావచ్చు.
- కడుపులో ఉండే బిడ్డ ఎదుగుదల కూడా తక్కువగా ఉంటుంది.
- ప్రసవం అయిన తర్వాత బిడ్డను ఐసీయూలో పెట్టడం, ఆహారం సరిగా తీసుకోకపోవడం లాంటి సమస్యలు రావచ్చు.

సుఖ ప్రసవమే లక్ష్యం



బీపీ వల్ల తల్లీబిడ్డ ఇద్దరికీ ప్రమాదమే. ఇటీవల వస్తున్న గర్భిణిల్లో చాలా మంది బీపీ సమస్యతో వస్తున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించి సుఖ ప్రసవం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. బీపీ విషయంలో నిర్లక్ష్యం చేసిన గర్భిణులు మాత్రం ప్రమాదకర స్థితిలో పడుతున్నారు. వారిని కూడా కోలుకునేలా వైద్యం చేయిస్తున్నాం. బీపీతో ప్రసవ సమయంలో ఫిట్స్ వచ్చి ఇద్దరి తల్లుల పరిస్థితి ప్రమాదకరంగా మారితే, మెరుగైన వైద్యంతో కోలుకునేలా చేశాం. గర్భిణులు తగు జాగ్రత్తలు పాటించి పౌష్టిక హారాన్ని తీసుకోవాలి. వైద్యుల సలహాలు పాటించాలి.

–షాలిని, గైనకాలజిస్ట్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, చిత్తూరు

మాతా శిశుమరణాల కట్టడి



మాతాశిశుమరణాల కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామ కృషి చేస్తోంది. మాతా శిశు సంరక్షణలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి విభాగం ఐసీయూను నూతనంగా ఏర్పాటు చేశాం. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రభుత్వం వారికి అందించే సేవలకు కొదవలేదు. పౌష్టికాహారం అందించడం, ఉచితంగా వైద్య పరీక్షలు, రెగ్యులర్‌గా చెకప్‌లు చేయిస్తోంది. ఈ సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రధానంగా బీపీ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యం ఉండకూడదు.

–రాజశేఖర్‌రెడ్డి, డీసీహెచ్ఎస్, చిత్తూరు

సామాన్య కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీలో పెద్దపీట



గురుమూర్తి

సాక్షి, తిరుపతి: వైఎస్సార్‌సీపీలో సామాన్య కార్యకర్తలకు పెద్దపీట వేస్తోంది. తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జిగా ప్రస్తుత ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి పేరుని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ పేరును ఖరారు చేశారు. వైఎస్సార్‌సీపీలో ఇద్దరూ అతి సామాన్య కార్యకర్తలే. ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామానికి చెందిన గురుమూర్తి అతి సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. అటువంటి వ్యక్తిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి తిరుపతి ఎంపీని చేశారు. సీఎం వైఎస్ జగన్ నమ్మకాన్ని వమ్ముచేయకుండా అనతి కాలంలోనే ప్రజా సేవకుడిగా పేరు తెచ్చుకున్నారు. గురుమూర్తిని మరోసారి తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జిగా ప్రకటించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నూకతోటి రాజేష్‌ని సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రకటించారు. రాజేష్ కూడా సామాన్య పార్టీ కార్యకర్త కావడం గమనార్హం.

ఒంగోలు రీజినల్ కో-ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి



తిరుపతి రూరల్: వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ విప్‌గా, చంద్రగిరి ఎమ్మెల్యేగా, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా ఇప్పటికే పార్టీలో పలు కీలక బాధ్యతలను చెవిరెడ్డి సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనే కీలకమైన ఒంగోలు పార్లమెంట్‌కు రీజినల్ కో-ఆర్డినేటర్‌గా చెవిరెడ్డిని నియమించారు. ఒంగోలు పార్లమెంట్ తోపాటు ఎంపీ పరిధిలోని ఏడు నియోజకవర్గల్లోనూ పార్టీ గెలుపు కోసం చెవిరెడ్డి కృషి చేయనున్నారు. తనపై నమ్మకంతో తనను రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెవిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నూకతోటి రాజేష్ వ్యక్తిగతం



తల్లిదండ్రులు: ఎస్. గంగాధరం, హేమలత
జననం: 25-8-1970
భార్యపేరు: చైతన్య భాను
కుమారుడు:చరిత్ శ్రీమాన్
స్వగ్రామం:వింజంలక్ష్మీరెడ్డిపల్లె, జీడీ నెల్లూరు మండలం
విద్యాభ్యాసం: ఎంఏ (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)
రాజకీయ నేపథ్యం: కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా సేవాదళ్ కార్యదర్శి (2004-2009)
ప్రస్తుత హోదా : జెన్ స్పోర్ట్స్ అకాడమీ జిల్లా అధ్యక్షుడు, జూడో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

శ్రీవారి దర్శనానికి 8 గంటలు



తిరుమల:భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 61,135 మంది స్వామివారిని దర్శించుకోగా 19,004 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 3.78 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టికెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

డయల్ యువర్ ఈఓ రేపు

తిరుమల: డయల్ యువర్ ఈఓ కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డితో ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుప వచ్చు. ఇందుకు భక్తులు 0877-2263261 నంబర్‌లో సంప్రదించాలి.

భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

చిత్తూరు కలెక్టరేట్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ కేడర్లలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేశారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆ జీవోల ప్రకారం బదిలీ అయిన అధికారులు నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.

- ఎన్టీఆర్ జిల్లా డీఆర్‌ఓ వల్లభనేని శ్రీనివాసరావును తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఈఓగా నియమించారు.
- చిత్తూరు సివిల్ సప్‌లైస్ కార్యాలయంలో విజిలెన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సి.రేణుకను తిరుపతి జిల్లా కేఆర్ఆర్‌సీ (కోనేరు రంగారావు కమిటీ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న భవానీ శంకరిని నూజివీడు ఆర్డీఓగా బదిలీ చేశారు.
- పోస్టింగ్ కోసం నిరీక్షిస్తున్న దేవేంద్రరెడ్డిని తిరుపతి జిల్లా ఏపీఐఐసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమించారు.
- నంద్యాల డీఆర్‌ఓ పుల్లయ్యను చిత్తూరు డీఆర్‌ఓగా నియమించారు.
- చిత్తూరు కలెక్టరేట్‌లో ఖాళీగా ఉన్న కేఆర్ఆర్‌సీ పోస్టుకు మధుసూదన్‌రెడ్డిని నియమించారు.
- డోన్ ఆర్డీఓగా పనిచేస్తున్న వెంకటరెడ్డిని నగరి ఆర్డీఓగా నియమించి సుజనను బదిలీ చేశారు.
- నగరి ఆర్డీఓ సుజనను తిరుపతి జిల్లా తుడా కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమించారు.
- చంద్రగిరి భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివను చిత్తూరు జిల్లా ఐడీసీఎల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమించారు.
- చిత్తూరు ఐడీసీఎల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న భవానిని చిత్తూరు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు.
- డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన రామ్ మోహన్‌ను తిరుపతి జిల్లాకు కేటాయించారు.

రుణ లక్ష్యాలను పూర్తి చేయండి

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో నిర్దేశించిన రుణలక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. పలు శాఖల అధికారులతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. జేసీ మాట్లాడుతూ పాడి రైతులకు డీఆర్‌డీఏ శాఖ సమన్వయంతో 2024 మార్చి నాటికి 1883 యూనిట్ల రుణ లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. మహిళా డెయిరీ సహకార సంఘాల సొసైటీల పేరుతో బ్యాంకు ఖాతాలు తెరిచే ప్రక్రియను ఫిబ్రవరి 3 లోపు పూర్తి చేయాలన్నారు. డీఆర్‌డీఏ, పశుసంవర్ధకశాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పుంగనూరులో టిడ్కో జాతర

- 1536 మంది లబ్ధిదారుల హర్షం
- ఒక్కొక్క ఇంటి విలువ రూ.15 లక్షలు
- రూ.110 కోట్లతో నిర్మాణాలు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు





పుంగనూరులో టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారుల సందడి, టిడ్కో గృహాలను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్

పుంగనూరు: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా పుంగనూరు సమీపంలోని గూడూరుపల్లి వద్ద జగనన్న కాలనీ ఏర్పాటు చేసి, అందులో టిడ్కో గృహాలను అత్యంత సుందరంగా నిర్మించారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి సొంత నియోజకవర్గ కేంద్రంలో 1536 గృహాలను బుధవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్ లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

నిర్మాణాలు

పట్టణ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వెనుక భాగంలో టిడ్కో గృహాలను సుమారు రూ.10 కోట్లు విలువ చేసే 5 ఎకరాల్లో 1536 గృహాలను రూ.100 కోట్లు ఖర్చు చేసి నిర్మించారు. నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో నిర్మించారు. 30 అడుగుల వెడల్పు గల సిమెంటు రోడ్లు, కాలువలు రూ.10 కోట్లతో నిర్మించారు. ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా పైపులైన్లు వేసి ఇంటింటికీ నీరు ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి వద్ద టిడ్కో ఇళ్లకు సిమెంటు రోడ్డు వేసి ఆర్చి నిర్మించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి జగనన్న పచ్చతోరణం ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో సుందర పట్టణంగా రూపుదిద్దుకుంది.

అంతా ఉచితం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిడ్కో గృహాలు ఉచితంగా అందించాలని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.2.65 లక్షలు వసూలు చేయాలని జారీ చేసిన జీవో 58ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రద్దు చేసి అంతా ఉచితమేనని ప్రకటించింది. రూ.15 లక్షలు విలువ చేసే ఇంటిని సైతం ఉచితంగా లబ్ధిదారుల పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంతో లబ్ధిదారుల ఆనందానికి హద్దులేకపోయింది.

అందరికీ పక్కా ఇళ్లు



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాల మేరకు ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీలు మంజూరు చేశాం. తెలుగుదేశం ప్రభుత్వంలో నామమాత్రంగా ఇళ్లు కేటాయించి, లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.10 లక్షలు విలువ చేసే స్థలంతో పాటు రూ.5 లక్షలతో నిర్మించిన ఇళ్లు ఉచితంగా అందజేసి సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది. దేశంలోనే ఏపీ గృహ నిర్మాణాల్లో అగ్రస్థానంలో నిలిచింది.

– రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సొంతిల్లు కలేననుకున్నా



నేను, నా భర్త కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాం. నా భర్త ఇల్లు కట్టుకుందామనుకున్న కోరిక నెరవేరలేదు. జగనన్న సీఎం కావడంతో మాకు అమ్మ ఒడి, ఆసరా, పావలావడ్డీ రుణాలతో పాటు టిడ్కో గృహాన్ని ఇచ్చి, నాకల నెరవేర్చారు. జగనన్న మేలు మరవలేం. మేము ప్రచారం చేసి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటాం.

– శాంతమ్మ, మంగళంకాలనీ, లబ్ధిదారు

నమ్మలేకపోయాం



పట్టణ సమీపంలో ఉన్న ఖరీదైన స్థలంలో ఇల్లు నిర్మించి ఇస్తారనే మాటలు నమ్మలేకపోయాం. కానీ జగనన్న ఇచ్చిన మాట నిలుపుకున్నారు. పేదవారైన మాకు పక్కా గృహాలు ఉచితంగా ఇవ్వడం నమ్మలేకపోయాం. వాటిని మా పేరు మీద రిజిస్టర్ చేసి ఇవ్వడం నిజంగా అదృష్టమే. ఈ జీవితంలో జగనన్న రుణం తీర్చుకోలేం.

– లుక్సానా, లబ్ధిదారు, పుంగనూరు

క్లుప్తంగా

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు టేకుమంద విద్యార్థి



దివ్య

బంగారుపాళెం: మండలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దివ్య బుధవారం జాతీయ ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు రాంచీ వెళ్లినట్లు జిల్లా క్రీడాప్రాధికారశాఖ అధికారి బాలాజీ తెలిపారు. పాఠశాలకు చెందిన దివ్య 9వ తరగతి చదువుతోందన్నారు. గత ఏడాది రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చాటడంతో రాష్ట్ర జట్టుకు ఎంపికై ందన్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జార్ఖండ్‌లోని రాంచీలో నిర్వహించనున్న 67వ జాతీయ ఖోఖో పోటీలలో ఏపీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తోందన్నారు.

కర్ణాటకలో యాక్ట్‌పై పరిశీలన



యాక్ట్ అమలుతీరు పరిశీలనలో అధికారులు

చిత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్ణాటకలో బుధవారం పీసీపీఎన్‌డీటీయాక్ట్‌పై డీఐఓ రవిరాజు పరిశీలన చేశారు. అక్కడ రామయ్య మెడికల్ కళాశాలలో పీసీపీఎన్‌డీటీ యాక్ట్ అమలుతీరుపై ఆరా తీశారు. దీంతో పాటు నాలుగు ప్రభుత్వ ఆస్పత్రి, మరో నాలుగు ప్రైవేటు ఆస్పత్రులను తనిఖీ చేశారు.

పలువురు సీఐల బదిలీ

చిత్తూరు అర్బన్: ఉమ్మడి జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ బుధవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు వీఆర్‌లో ఉన్న చిన్న గోవిందులను గంగవరం యూపీఎస్‌కు, చిత్తూరు దిశలో పనిచేస్తున్న బి.లక్ష్మన్న అనంతపురం జిల్లా శింగనమలకు బదిలీచేశారు. అనంతపురం రేంజ్ వీఆర్‌లో ఉన్న శ్రీరాముడును తిరుపతి ట్రాఫిక్‌కు, విజయకుమార్‌ను తిరుమల వన్‌టౌన్‌కు, శ్రీకాంత్‌రెడ్డిని తిరుచానూరు యూపీఎస్‌కు, తమీమ్ అహ్మద్‌ను తిరుపతి రూరల్ యూపీఎస్‌కు, రామయ్యను చంద్రగిరి యూపీఎస్‌కు, మురళీకృష్ణను తిరుపతి సీసీఎస్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

జిల్లా స్థాయిలో 'ఆడుదాం'





జిల్లా స్థాయి కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ అముద, జేసీ

చిత్తూరు కలెక్టరేట్ : క్రీడల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నగర మేయర్ అముద, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వ తేదీ వరకు ఈ పోటీలు కొనసాగుతాయని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారులు చేరుకోవడం అభినందనీయమన్నారు. గతంలో గ్రామస్థాయిలో క్రీడాకారులకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ సరైన వేదిక లేకపోవడంతో రాణించేవారు కాదని గుర్తుచేశారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో జిల్లా స్థాయిలో ప్రతిభచాటి రాష్ట్ర స్థాయిలో చిత్తూరు జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలన్నారు. జిల్లా స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో విజేతలకు మొదటి బహుమతిగా రూ.60 వేలు, రెండవ బహుమతిగా రూ.30 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు అందజేయనున్నట్లు వివరించారు. బాడ్మింటన్ విజేతలకు మొదటి బహుమతిగా రూ.35వేలు, రెండవ బహుమతిగా రూ.20 వేలు, మూడవ బహుమతిగా రూ.10 వేలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించామన్నారు. జెడ్పీ సీఈఓ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పోటీలు పకడ్బందీగా చేపట్టామన్నారు. ఈ పోటీలతో గ్రామాల్లో క్రీడావాతావరణం పెంపొందినట్లు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్‌లో రాణించిన క్రీడాకారులు నితిన్, శ్రావణి, జాతీయ స్థాయి ఖో- ఖోలో రాణించిన క్రీడాకారులు రాజ్ కుమార్, కబడ్డీలో రాణించిన క్రీడాకారిణి గుల్జార్‌ను అభినందించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జేసీ వాలీబాల్ ఆడీ క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చిన్నయ్య, నగర పాలక కమిషనర్ అరుణ, డీఎస్‌డీఓ బాలాజీ, డీఎల్‌డీఓ బాలాజీ, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధుల వెల్లువ

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. ఈ నిధులను రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయనున్నారు. మొదటి విడత టైడ్ గ్రాంటు కింద రూ.17,43,56,153 విడుదల చేయగా, అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ.11,52,29,049 కేటాయించారు. దీంతో మొదటి విడత వడ్డీ తాలూకు మొత్తం రూ.26,83,664 అన్ని గ్రామ పంచాయతీ ఖాతాలకు జమ అయింది.

మండలాల వారీగా నిధుల మంజూరు

మండలం	టైడ్ (రూ.)	అన్‌టైడ్ (రూ)	మండలం	టైడ్ (రూ.)	అన్‌టైడ్ (రూ)
బైరెడ్డిపల్లె	71,03,037	46,94,275	పెద్దపంజాణి	72,89,036	48,17,198
బంగారుపాళ్యం	86,54,881	57,19,862	పులిచెర్ల	44,13,234	29,16,632
చిత్తూరు	34,26,233	22,64,338	పుంగనూరు	68,21,989	45,08,536
చౌడేపల్లె	50,53,369	33,39,687	పూతలపట్టు	53,99,057	35,68,143
జీడీనెల్లూరు	81,97,027	54,17,280	రామకుప్పం	67,27,739	44,46,249
గంగవరం	66,53,408	43,97,124	రొంపిచెర్ల	25,56,915	16,89,824
గుడిపాల	49,38,836	32,63,995	ఎస్‌ఆర్‌పురం	46,15,736	30,50,464
గుడుపల్లె	54,15,931	35,79,297	శాంతిపురం	72,90,268	48,18,018
ఐరాల	59,97,231	39,63,469	సదుం	53,51,435	35,36,670
కార్వేటినగరం	55,59,623	36,74,265	సోమల	54,10,922	35,75,985
కుప్పం	81,58,540	53,91,842	తవణంపల్లె	64,52,017	42,64,032
నగరి	36,75,344	24,28,974	వి.కోట	1,02,95,860	68,04,360
నింద్ర	34,56,908	22,84,614	వెదురుకుప్పం	57,40,324	37,93,685
పలమనేరు	35,31,555	23,33,946	విజయపురం	36,49,181	24,11,687
పాలసముద్రం	28,92,309	19,11,477	యాదమరి	55,17,765	36,46,597

చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష



నిందితుడు వసంత్

చిత్తూరు అర్బన్: ద్విచక్ర వాహనం చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎం.మాధవి బుధవారం తీర్పు చెప్పారు. ఏపీపీ కృష్ణారెడ్డి కథనం మేరకు, చిత్తూరు రూరల్ మండలం పాలంతోపునకు చెందిన మణికంఠ తన ఇంటి ముందు ఉంచిన ద్విచక్ర వాహనాన్ని 2022 ఆగస్టు 10న చోరీ చేశారు. దీంతో మణికంఠ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు చిత్తూరు తోటపాళ్యంకు చెందిన వసంత్(30)ను అదుపులోకి తీసుకుని విచారించారు. దొంగతనం విషయం బయట పడింది. దీంతో వసంత్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. పూర్వపరాలను పరిశీలించిన పిదప నేరం రుజువుకావడంతో నిందితుడికి ఏడాది జైలు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

ఆర్‌ఐలకు స్థానచలనం

చిత్తూరు అర్బన్: ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న పలువురు ఆర్‌ఐలకు స్థాన చలనం కల్పిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరులో పనిచేస్తున్న మధును కర్నూలు జిల్లాకు, నంద్యాలలో పనిచేస్తున్న సుధాకర్‌ను చిత్తూరుకు, తిరుపతిలో పనిచేస్తున్న శ్రీనివాసులు, చలపతిని అన్నమయ్య జిల్లాకు, చంద్రశేఖర్‌ను సత్యసాయి జిల్లాకు, నాగభూషణంను నంద్యాల జిల్లాకు, కర్నూలులో పనిచేస్తున్న రమణ, శివారెడ్డి, పోతుల రాజును తిరుపతికి, సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న రాజశేఖర్‌రెడ్డిని తిరుపతికి స్థాన చలనం కల్పిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు వారు త్వరలో బాధ్యతలను స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రజలే వైఎస్సార్‌సీపీ ప్రచారకర్తలు



విజయానందరెడ్డితో మాట్లాడుతున్న వృద్ధురాలు

చిత్తూరు కార్పొరేషన్: ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలే జగనన్నకి ప్రచారకర్తలని ఆ పార్టీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు. స్థానిక మురకంబట్టులో బుధవారం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని తెలుసుకున్నారు. అర్హతే ప్రామాణికంగా జగనన్న ప్రభుత్వం పథకాలు అందజేస్తోందన్నారు. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రతి నెలా వలంటీర్లను ఇంటికే పంపి పింఛన్ ఇస్తున్నాడు నా ఓటు జగన్‌కే అని ఓ అవ్వ చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం కాబట్టే ప్రజల ముందుకు వెళ్లి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ధైర్యంగా అడుగుతున్నామన్నారు. ఒక్క వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోవడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఒక్కటై కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, టౌన్‌బ్యాంకు చైర్మన్ రాంగణేష్, పార్టీ నగర అధ్యక్షులు టిమ్ము, స్థానిక కార్పొరేటర్ సహదేవన్, యువ నాయకులు మనోజ్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

భారీగా తహసీల్దార్ల బదిలీలు

- ఉద్యోగ విరమణ, మూడేళ్లు పూర్తి కాని వారికి మినహాయింపు
- జిల్లాకు కేటాయించిన తహసీల్దార్లకు తదుపరి పోస్టింగ్‌లు
- ఉత్తర్వులు జారీచేసిన సీసీఎల్‌ఏ అడిషనల్ సెక్రటరీ ఇంతియాజ్

చిత్తూరు కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లను బదిలీ చేశారు. ఈ మేరకు బుధవారం సీసీఎల్‌ఏ అడిషనల్ సెక్రటరీ ఇంతియాజ్ ఉత్తర్వులు జారీచేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాతిపదికన తహసీల్దార్ల బదిలీలను నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి 67 మంది బదిలీ కాగా, చిత్తూరు జిల్లాకు ఇతర జిల్లాల నుంచి 67 మందిని నియమించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఒకే మండలంలో మూడేళ్ల లోపు ఉన్న 5 మందిని, 30-06-2024 నాటికి ఉద్యోగ విరమణ కానున్న 11 మందికి బదిలీల నుంచి మినహాయింపు కల్పించారు. జిల్లాకు కేటాయించిన తహసీల్దార్లకు చిత్తూరు కలెక్టర్ తదుపరి పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

చిత్తూరు జిల్లానుంచి బదిలీ అయిన తహసీల్దార్లు

కులశేఖర్ చిత్తూరు కలెక్టరేట్ నుంచి కర్నూలు జిల్లాకు, వాసుదేవన్ కలెక్టరేట్ నుంచి చిత్తూరు, బ్యూలా కలెక్టరేట్ నుంచి కర్నూలు, శివరామ్ నగరి ఆర్డీఓ కార్యాలయం నుంచి వైఎస్‌ఆర్ కడపజిల్లాకు, కృష్ణకుమార్ కుప్పం ఆర్డీఓ ఆఫీస్ ఏఓ నుంచి వైఎస్సార్ కడప జిల్లా, అమరనాథ్ రొంపిచెర్ల నుంచి వైఎస్సార్ కడప, సీతారామ్ పుంగనూరు నుంచి అనంతపురం, మాధవరాజు చౌడేపల్లి నుంచి కర్నూలు, చంద్రశేఖర్ సదుం నుంచి కర్నూలు, అమర్‌నాథ్ గంగవరం నుంచి వైఎస్సార్ కడప, కుమారస్వామి బైరెడ్డిపల్లి నుంచి అనంతపురం, చిట్టిబాబు వి కోట నుంచి అనంతపురం, పార్వతి కుప్పం నుంచి కర్నూలు, గుర్రప్ప గుడుపల్లి నుంచి కర్నూలు, మురళిమోహన్ చిత్తూరు అర్బన్ నుంచి నంద్యాల, బాబు రాజేంద్రప్రసాద్ గుడిపాల నుంచి నంద్యాల, హనుమంతు యాదమరి నుంచి అనంతపురం, ఇన్బనాథన్ జీడీ నెల్లూరు నుంచి అన్నమయ్య, కళావతి పెనుమూరు నుంచి శ్రీ సత్యసాయి, బెన్నురాజ్ బంగారుపాళ్యం నుంచి వైఎస్సార్ కడప, రవికుమార్ కార్వేటినగరం నుంచి అనంతపురం, లక్ష్మీనారాయణ వెదురుకుప్పం నుంచి అనంతపురం, జయప్రకాష్ ఎస్‌ఆర్‌పురం నుంచి నంద్యాల, బాబు పాలసముద్రం నుంచి నంద్యాల, చంద్రశేఖర్‌రెడ్డి నగరి నుంచి భగవతి నింద్ర నుంచి వైఎస్‌ఆర్ కడప, శేషగిరిరావ్ పులిచెర్ల నుంచి అన్నమయ్య జిల్లాలకు బదిలీ చేశారు.

తిరుపతి జిల్లా నుంచి బదిలీలు

కుప్పయ్య కలెక్టరేట్ ప్రొటోకాల్ విభాగం నుంచి వైఎస్సార్ కడప జిల్లా, భారతి కలెక్టరేట్ నుంచి వైఎస్సార్ కడప, ఝాన్సీలక్ష్మీ శ్రీకాళహస్తి ఆర్డీఓ ఆఫీస్ ఏఓ గా పనిచేస్తూ కర్నూలుకు, హనుమంతనాయక్ బాలయ్యపల్లి నుంచి అనంతపురం, కృష్ణ నాయుడుపేట నుంచి వైఎస్సార్ కడప జిల్లాకు, భార్గవి బీఎన్ కండ్రిగ నుంచి నంద్యాలకు, జరీన సత్యవేడు నుంచి అన్నమయ్య జిల్లా, నిత్యానందబాబు తొట్టంబేడు నుంచి అనంతపురం, ఉదయ్‌సంతోష్ రేణిగుంట నుంచి కర్నూలు, శివప్రసాద్ ఏర్పేడు నుంచి వైఎస్సార్ కడప, శ్రీదేవి కేవీబీపురం నుంచి అనంతపురం, మధుసూదన్‌రావ్ పిచ్చాటూరు నుంచి వైఎస్సార్ కడప, ప్రమీల నారాయణవనం నుంచి వైఎస్సార్ కడప, వెంకటరమణ తిరుపతి అర్బన్ నుంచి వైఎస్సార్ కడప, సుబ్రహ్మమణ్యం తిరుపతి రూరల్ నుంచి అనంతపురం, శిరీష చంద్రగిరి నుంచి వైఎస్సార్ కడప, భాగ్యలక్ష్మి పాకాల నుంచి వైఎస్సార్ కడప, వెంకటేశ్వర్లు ఆర్‌సీ పురం నుంచి నంద్యాల, ఐ.సుబ్రహ్మణ్యం వడమాలపేట నుంచి వైఎస్సార్ కడప, పరమేశ్వరస్వామి పుత్తూరు నుంచి అనంతపురం, దస్తగిరయ్య ఎర్రా వారిపాళ్యం నుంచి అనంతపురం, లోకేశ్వరి చిన్నగొట్టిగల్లు నుంచి అనంతపురం, రమేష్‌బాబు ఎండోమెంట్స్ నుంచి వైఎస్సార్ కడప, వెంకటలక్ష్మణ ఎండోమెంట్స్ నుంచి వైఎస్సార్ కడపలను బదిలీ చేశారు.

చిత్తూరు జిల్లాకు రానున్న తహసీల్దార్లు

విజయలక్ష్మి(అనంతపురం), హరికుమార్ (అనంతపురం), వసంతలత (అనంతపురం), నాగరాజు (అనంతపురం), నారాయణస్వామి (అనంతపురం), నీలకంఠరెడ్డి (అనంతపురం), రంగనాయకులు(అనంతపురం), నాగేంద్ర (అనంతపురం), సయ్యద్ సుబుద్దిన్ (అనంతపురం), సుబ్బలక్ష్మమ్మ (అనంతపురం), శ్రీధర్ (అనంతపురం), స్వర్ణలత (అనంతపురం), సురేష్‌కుమార్ (అనంతపురం), మురళీకృష్ణ (అనంతపురం), హసీనాభీ (కర్నూలు), శ్రీని వాసులు (కర్నూలు), ఆల్ఫ్రెడ్ (కర్నూలు), నాగమణి (కర్నూలు), మల్లికార్జునరావ్ (కర్నూలు), షేక్ మోహిద్దీన్ (కర్నూలు), సుభద్రమ్మ (కర్నూలు), శివరాముడు (కర్నూలు), సుభద్ర (కర్నూలు), పుష్పకుమారి (కర్నూలు), వేణుగోపాలరావ్ (కర్నూలు), రవి (కర్నూలు), చంద్రశేఖర్(కర్నూలు), శ్రీనివాసరెడ్డి (వైఎస్సార్‌కడప), చంద్రశేఖర్‌రెడ్డి (వైఎస్సార్ కడప), సుబ్రహ్మణ్యంరెడ్డి (వైఎస్సార్‌కడప), దైవదీనమ్(వైఎస్సార్‌కడప)

తిరుపతి జిల్లాకు కేటాయించిన తహసీల్దార్లు

ఉషారాణి (అనంతపురం), బాలకృష్ణ (అనంతపురం), మారుతి (అనంతపురం), వాణిశ్రీ(అనంతపురం), నాగరాజు(అనంతపురం), నరసింహరావ్(కర్నూలు), శ్రీనివాసగౌడ్ (కర్నూలు), హుసేన్ సా హేబ్ (కర్నూలు), రామాంజనేయులు (కర్నూలు), శరత్ (వైఎస్సార్ కడప), శ్రీవాణి (వైఎస్సార్ కడ ప), గంగయ్య (వైఎస్సార్ కడప), నాగేశ్వరరావు (వైఎస్సార్ కడప), రాజ సింహ నాగేంద్ర (వైఎస్సార్‌కడప), అలిఖాన్ (వైఎస్సార్ కడప), ఉదయ భాస్కరరాజు (వైఎస్సార్‌కడప), శంకర్‌రావ్ (వైఎస్సార్ కడప), నారాయణరెడ్డి (వైఎస్సార్ కడప), ఉదయభారతి (వైఎస్సార్ కడప), లక్ష్మీదేవి (వైఎ స్సార్ కడప), శ్రీధర్‌రావ్ (వైఎస్సార్ కడప), శ్రీరాములునాయక్ (వైఎస్సార్ కడప), నరసింహులు (వైఎస్సార్ కడప), మహబూబ్‌చంద్ (వైఎస్సార్‌కడప)

వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుని వ్యక్తి మృతి



మృతి చెందిన గణపతి

సోమల: వేటగాళ్లు వేసిన విద్యుత్ ఉచ్చులో చిక్కుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకట నరసింహులు కథనం మేరకు, మండలంలోని ఆవులపల్లె పంచాయతీ పెద్దదేవల కుప్పం వద్ద ఉన్న యానాదివాడకు చెందిన పలువురు తమ గొర్రెలను మేత కోసం మంగళవారం అడవికి తీసుకెళ్లారు. సాయంత్రం చందు ఇంటికొచ్చి గొర్రెలు తప్పిపోయాయని చెప్పడంతో ఆయన అన్న గణపతి (20), గ్రామానికి చెందిన సిద్ధప్ప(30), ఈశ్వర్ తదితరులు కలిసి గొర్రెలను వెతకడానికి సుందరం నాయుడు మామిడి తోట వైపు వెళ్లారు. అక్కడ అడవి జంతువుల కోసం వేటగాళ్లు వేసిన విద్యుత్ తీగలు తగిలి గణపతి, సిద్ధప్ప షాక్‌కు గురయ్యారు. అక్కడే ఉన్న ఈశ్వర్ కుటుంబ సభ్యులకు ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. వెంటనే గ్రామస్తులు, కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లి, వారిద్దరినీ ఆటోలో పెద్ద ఉప్పరపల్లె పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. ఆస్పత్రి వద్దకు చేరుకోగానే గణపతి మృతి చెందాడు. సిద్ధప్పను మెరుగైన చికిత్స కోసం సదుం సీహెచ్‌సీకి తరలించారు. అడవి జంతువుల కోసం సుధాకర్ నాయుడు, మల్లికార్జున నాయుడు, శేషాద్రి నాయుడు, గుత్తా సుందర నాయుడు, చంద్ర నాయుడు విద్యుత్ ఉచ్చులు వేసినట్లు మృతుని భార్య నాగవేణి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి నాలుగు నెలల క్రితమే వివాహమైంది. వ్యక్తి చనిపోయిన స్థలం నుంచి కిలోమీటరు మేర అటవీ జంతువుల వేట కోసం విద్యుత్ కంచె వేయడం చర్చనీయాంశమైంది. మృతుడు గణపతి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

సదుం: మనస్తాపంతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు, పాలమంద పంచాయతీ చెరువుముందరపల్లెకు చెందిన రామిరెడ్డి (28) కుమారుడు వసంతకుమార్‌రెడ్డి మిత్రులతో కలిసి ఉద్యోగం కోసం ఒంగోలులో కిరణ్ అనే వ్యక్తికి రూ.10 లక్షలు ఇచ్చాడు. అతను ఉద్యోగం కల్పించక పోగా డబ్బులు తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నాడు. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మారుతి సందర్శించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని పీలేరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

12 నుంచి అతిరుద్ర, శ్రీమహాలక్ష్మీయాగం

తిరుపతి కల్చరల్: దివ్యాంజన్ సాయ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు తుమ్మలగుంట మైదానంలో అతిరుద్ర, శ్రీమహాలక్ష్మీయాగం నిర్వహించనున్నట్లు సాయివిజయ్ శర్మ తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకకల్యాణార్థం అతిరుద్రం మహాలక్ష్మీయాగం చేపడుతున్నట్లు తెలిపారు. యాగంలో భాగంగా రోజూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు గణపతి పూజ, గణపతి హవనం, రుద్రాభిషేకం, రుద్రహవనం, 10.30 నుంచి విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మి సహస్ర కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యాగంలో పాల్గొనదలిచిన వారు రూ.699, రూ.799 టికెట్లను తీసుకోవాలని కోరారు. ఈనెల 2వ తేదీ నుంచి టికెట్లు ఇస్తామని తెలిపారు. టికెట్లు కొనుగోలు చేసిన భక్తులు యాగానికి వచ్చే సమయంలో రెండు రాగి, ఇత్తడి ప్లేట్లు తీసుకురావాలని, శివలింగం, శ్రీచక్రం తదితర పూజా సామగ్రి ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లభించే సొమ్ము ద్వారా వికలాంగులు, అంధుల సంక్షేమం కోసం వినియోగిస్తామని తెలిపారు. వివరాలకు 9490309105ను సంప్రదించాలని ఆయన కోరారు.

మేమంతా జగన్ వెంటే..



నాయకులతో కలసి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ గురుమూర్తి

నారాయణవనం: రాబోవు ఎన్నికల్లో సంక్షేమ సారథి జగనన్న వెనుక నడవడానికి మేమందరం సిద్ధంగా ఉన్నామని వైఎస్సార్ సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. బుధ వారం నారాయణవనంలో ఎంపీ మద్దెల గురుమూర్తి పార్టీ శ్రేణులతో కలిసి సిద్ధం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ల సంక్షేమానికి సీఎం జగనన్న పెద్దపీట వేశారన్నా రు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఎందరు ఎన్ని కుతంత్రాలు చేస్తూ, ఏకమైనా.. ఎన్నికల కురుక్షేత్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, సంక్షేమ ఫలాలను అందుకున్న ప్రతి ఒక్కరూ అండగా ఉన్నంత వరకు జగనన్నకు గెలుపు తథ్యం అని అన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ కోనేటి బాబు, వైస్ ఎంపీపీ శివశంకర్, కో ఆప్షన్ సభ్యుడు మణిరెడ్డి, నాయకులు పళణిరెడ్డి, రాజారెడ్డి, సాయిరవి, చిన్నదొరై, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, కైలాసనాథ కోన ఆలయ చైర్మన్ సుబ్రమణ్యం, కోన మాజీ చైర్మన్ భాస్కర్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సైకత 'బ్రహ్మానందం

చిల్లకూరు: హాస్యబ్రహ్మ డాక్టర్ బ్రహ్మానందం పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం ఆయనకు ఓ శిల్పి సైకత శుభాకాంక్షలు తెలిపారు. ఏరూరు గ్రామానికి చెందిన సైకత శిల్పకారుడు మంచాల సనత్‌కుమార్ మండలంలోని సముద్రం తీరంలో బ్రహ్మానందం సైకత శిల్పాన్ని రూపొందించారు. ఫిబ్రవరి ఒకటో తేదీ బ్రహ్మానందం పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ శిల్పాన్ని రూపొందించినట్లు తెలిపారు.